



నేడు బి.వి.రాఘవులు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిఐటియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు నేడు నెల్లూరు నగరానికి రానున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, దేశవ్యాపితంగా ఆందోళన నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా మంగళ వారం ఉదయం 10గంటలకు నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి, జెడ్‌పిమీదుగా కలెక్టరేటుకు ర్యాలీ నిర్వహించనున్నారు.కలెక్టరేట్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బివి రాఘవులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతు సంఘాల నాయకులు హాజరుకావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్యలు కోరారు.



బి.వి. రాఘవులు

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి..!

సిఐటియు ఆధ్వర్యాన బైక్ ర్యాలీ

ప్రజాశక్తి -నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకించాలని కోరుతూ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నగరంలోని శెట్టిగుంట రోడ్డు సెంటర్ నుండి స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె అజయ్ కుమార్ సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు మాట్లాడుతూ నవంబర్ 26 మంగళవారం ఉదయం 10 గంటలకు గాంధీ బొమ్మ వద్ద నుండి కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగు ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడైన కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, పరిశ్రమలలో కార్మికుల జీతాలకు భద్రత కల్పించాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు కోరారు.ఈ ర్యాలీ శెట్టిగుంట రోడ్డు వద్ద ప్రారంభమై పప్పుల వీధి,ఆత్మకూరు బస్టాండ్,మినీ బైపాస్,ముత్తుకూరు గేటు, వి ఆర్ సి, ట్రంకు రోడ్డు మీదుగా ఏబీఎన్ కాంపౌండ్ వరకు నిర్వహించారు.సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, మూలం ప్రసాద్, బి రాంబాబు,ఎం అశోక్ నాయకులు షేక్ మస్తాన్ బి, పి సూర్య నారాయణ, ఎస్ అంకయ్య, ఏ శ్రీనివాసులు, చెంచులు, ఎం శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బి

కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలో తొలగించిన 16 మంది విఒఎలను విధుల్లోకి తీసు కోవాలంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసి సదరు విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని విఒఎ యూనియన్ జిల్లా కన్వీనర్ దగ్గర అన్నపూర్ణమ్మ కోరారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. కోర్టు నుంచి ఉత్తర్వులు పొందిన 16 మంది విఒఎలు గతంలో కలెక్టర్‌ను కలిసినప్పుడు కోర్టు ఆదేశాలను పాటించాలని అధి కారు లను ఆదేశించారు. దీనిపై స్పందన లేకపోవడంతో మళ్లీ కలెక్టర్‌ను కలిశారు. విఒఎలపై వేధింపులను నివారించాలని, తొలగించినవారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మల్లిక సుభాషిని శిరీష ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డి అన్నపూర్ణమ్మ



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల సర్వే, రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువ శాతంలో వస్తు న్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సమగ్ర జన గణ తోపాటు కుల గణన కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కేశన శంకర్రావు కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ముత్తుకూరు మండలం నేలటూరు ఏపీ జెన్ కో యాష్ పాండ్ బాధితులు నష్టపరిహారం అందించాలని కోరారు. ఎక్కువగా భూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు.మొత్తం 280 అర్జీలను ప్రజలు అందజేశారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు జిల్లా కావలి మండలం, బుడంగుంట గ్రామానికి చెందిన సింగంశెట్టి బాలయ్య సోమవారం నెల్లూరు కలెక్టరేట్ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్న సమయంలో బాధితుడు తమ భూమి విషయంలో వైసీపీ నేతలు అరాచకం సృష్టిస్తున్నారని, జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలంటూ ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడ్డాడు.వెంగం శెట్టి బాలయ్య అను వ్యక్తి, సన్ ఆఫ్ నరసింహ బుడంగుంట గ్రామం, కావలి నియోజకవర్గానికి చెందిన వ్యక్తి, తనకు చెందిన ఇందిరమ్మ ఇంటిని, కృష్ణమూర్తి అనే వ్యక్తి దౌర్జన్యంగా, తప్పుడు పత్రాలు సృష్టించి తనను, వేధిస్తున్నాడని, ఈ విషయమై గత 5 సం వత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగిన, తనకు న్యాయం జరగలేదని వాపోయాడు. ఒంటిపై పెట్రోలు పోసుకొని, జిల్లా కలెక్టరేట్ వద్దకు రాగా, అక్కడ ఉన్న పోలీస్ వారు అతని ఆపారు. ఒంటిపై నీరు పోసి, పై అధికారులకు సమాచారం అందించారు. డిఆర్‌ఒ ఘటనా స్థలానికి చేరుకుని బాధితున్ని విచారించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూవైసీపీ నేతలు మారుమూడి కృష్ణమూర్తి, హరిబాబు, విఆర్‌ఎలు భాస్కర్, వెంకయ్యలు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.2007లో తనకు ఇళ్ల స్థలం పట్టా ఇవ్వగా, ఇళ్లు నిర్మించుకుంటే తమదంటున్నారంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఐదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని ఆరోపణ చేశాడు.ఇక దిక్కుతోచక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని బాధితుడు వాపోయాడు.ఏదేమైన న్యాయం చేయాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న బాధితుడు

శతాధిక వృద్ధురాలి మృతి

-గుడ్లూరు : శతాధిక వృద్ధురాలు మృతిచెందింది. గుడ్లూరు లో స్థిర నివాసం కలిగి జీవనం సాగిస్తున్న (102) ఏళ్ల వయసు కలిగిన రాయ కోటమ్మ సోమవారం మృతి చెందింది. జీవించిన కాలమంతా ఎవరి మీద ఆధారపడకుండా తానే సొంతంగా పని చేసుకుంటూ స్వయంగా వంట చేసుకుని జీవనం సాగించిన కోటమ్మ వారం రోజుల కిందట అస్వస్థకు గురైంది. ఈ నేపథ్యంలో తనువు చాలించింది. ఆమె మనుమళ్ల,బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు

వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి -నెల్లూరు

గ్రామ వార్డు, వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, 10,000 వేతన హామీ నెర వేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. సిఐటియు నాయకులు కె పెంచల నరసయ్య, అల్లాడి గోపాల్, గ్రామ వార్డు వలంటీర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెంచలయ్య మాట్లాడుతూ గ్రామ వార్డు వలంటీర్ల ఉపాధిని కాపాడాలని రూ. 10,000 హామీ అమలు చేయాలన్నారు. బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలు, అనిత, పుష్ప, సుజాత పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -నెల్లూరు :మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పలువురు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటండి కార్యక్రమం" వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల (తాతయ్య బడి)లో మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్.5. 2024 సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద మొక్క నాటమని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని వెంగళరావు నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీభారతి మొక్కను నాటి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సెట్నెల్ సీఈవో బి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భూషణ్ కుమార్, సెట్నెల్ సిబ్బంది ఉన్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు

అల్పపీడనం ప్రభావం నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మాట్లాడారు.జిల్లా అధికారులు తమ సిబ్బందితో సహాయ చర్యల్లో పాల్గొనటానికి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 0861-2331261 కు ప్రజలు సహాయం కొరకు ఫోన్ చేయవచ్చునని ఆయన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఇ అశోక్, గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ డి.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్,జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ పాల్గొన్నారు.

వర్షాలను ఎదుర్కొనేందుకు సిద్ధం

వాతావరణ శాఖ ప్రకటించిన తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది భారీ వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు

విద్యుత్ సిబ్బందికి సెలవులు రద్దు

వాతావరణ శాఖ జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో విద్యుత్ సిబ్బందికి సెలవులు రద్దు చేశామని, ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్ లో అందుబాటు లో ఉండాలని ఎస్ ఈ వి.విజయన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్ర వాయుగుండం గా మారి తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరిని నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.



కలెక్టర్ ఓ ఆనంద్

రెవెన్యూ స్థలాలను పరిరక్షించండి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ అభివద్ధి మండల కమిటీ ప్రతినిధులు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజను కలసి సోమవారం వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ ఆఫీస్ ప్రాంగణంలో పది ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న స్థలంలో పెట్రోల్ బంకు పెట్టుకుని వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఇవ్వటం బాధాకరమన్నారు. 80 వేల జనాభా కలిగిన కందుకూరు పట్టణానికి 8పెట్రోల్ బంకుల అవసరం ఉన్నట్లుగా ఉంది. ఇప్పటికే పట్టణంలో అడుగడుగున పెట్రోల్ బంకుతో తొమ్మిది పెట్రోల్ బంకులు ఉన్నాయి.తహశీల్దార్ కార్యాల యానికి ఎదురుగానే ఓ ప్రయివేటు వ్యక్తికి పెట్రోల్ బంక్ ఉంది. ప్రభుత్వ విశాలమైన కార్యాలయ ప్రాంగణంలో ప్రయివేటు వ్యక్తులకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకి అనుమతి ఇవ్వడం అంటే రెవెన్యూ వారి చేతులు ఎవడు తడిపారని అడిగారు. ఈ అక్రమ అనుమతి వెనక ఎంత చేతులు మారింది.. ఈ చర్య ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా వ్యతిరేకమైనదని నిస్సంకోచకంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా ఇలాంటి అనుమతులను రద్దు చేసి ప్రభుత్వ రెవెన్యూ స్థలాలను కాపాడాలన్నారు. కందుకూరు నియోజకవర్గ అభివద్ధి కమిటీ సభ్యులు రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాలేటి కోటేశ్వరరావు,ముప్పవరపు కిషోర్, బి వెంకటేశ్వర్లు బి సురేష్, , రఫీ, తోకల వెంకటేశ్వర్లు, చింతరబోయిన నరేష్, అయ్యన్న, నంబూరి సుధాకర్, అల్లం చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

యోగా పోటీల్లో సత్తాచాటిన 'ఒవెల్' విద్యార్థులు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

నగరంలోని 11వ డివిజన్ సరస్వతీ నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆదివారం చెన్నై నగరంలో జరిగిన నేషనల్ యోగ పోటీలలో పాల్గొన్నారు. అనేక పతకాలు సాధించారు. 9 నుంచి 11 ఏళ్ల వయసు గల విద్యార్థులు మధ్య జరిగిన యోగ పోటీలలో మంచి ప్రతిభ కనబపరిచారు.ప ఆరవ తరగతి చదువుతున్న వై.నాగ మౌనిష్ మొదటి స్థానంలో నిలిచింది. ఆర్.శ్రీరిష ఆరో స్థానంలో నిలిచాడు.13 నుండి 15 ఏళ్ల వయసుగల విద్యార్థుల విభాగపు పోటీల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న వై.రీతు రాయల్ మూడో స్థానంలో నిలిచింది.6 నుండి 8 సంవత్సరాల వయసు గల విద్యార్థుల విభాగంలో జరిగిన పోటీలో ఐదో తరగతి చదువుతున్న సి.హెచ్ .కౌషిక్ ,ఎస్ కె అయాన్,పి.రిషిక్ ,డి.కుందన శ్రీ ,జి.హాసిని,బి.వి.ప్రహర్షిత ఐదో స్థానంలో నిలిచారు. అక్షయ ఆరో స్థానంలో నిలిచింది.ఆ విద్యార్థులను ఓవెల్ పాఠశాలల చైర్మన్ ఆర్.వేణు సిఇఒ ప్రమీల, ఈ.డి.బాలు, జి.ఎం.మహదేవ్, డి.జి.ఎం .శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రభాకర్, హై స్కూల్ ఇంచార్జ్ మల్లికార్జున ,ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ, ఎజిఎం.సునీల్ విద్యార్థులను అభి నందించారు.. ప్రిన్సిపల్ ప్రభాకర్ విశిష్టతను వివరించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన యోగా టీచర్ పద్మావతికి ప్రిన్సిపల్ ప్రత్యేక అభి నందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం



జనిగర్ల నాగరాజును సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

'జనిగర్ల'కు సన్మానం

ప్రజాశక్తి -గుడ్లూరు :రాష్ట్ర యాదవ కార్పొరేషన్‌కు డైరెక్టర్ గా ఎంపికైన టిడిపి మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజుకి గుడ్లూరు లోని విద్యా వనరుల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి దక్కించుకున్న నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలిపారు. యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ అందరిని కలుపుకుని ముందుకు సాగాలని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. యుటిఎఫ్ నాయకులు మనోహరం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఎంఈఓ గోవర్ధన్ మండల యుటిఎఫ్ నాయకులు జి మధుసూదన్ 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఇంటూరు'ను కలిసిన వైద్యులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం కందుకూరు పట్టణానికి చెందిన ప్రయివేటు హాస్పిటల్ డాక్టర్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వంగా కలిశారు డాక్టర్లు పట్టణంలో భద్రత దష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కొరకు 3.80 లక్షల రూపాయలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి అందజేశారు.ఈ సందర్భంగా పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహాయం అందించిన ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఇంటూరి'ని కలిసిన ఉప విద్యాశాఖాధికారి

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎంవి జానకిరామ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్ డే గురించి ఎంఎల్ఎకు ఇప్యూటి డిఇఓ వివరించారు. విద్యాశాఖ మెగా పేరెంట్స్ డే జరుపుటకు మండలానికి 1 ఉన్నత పాఠశాల చొప్పున 5 మండలాలలో గుర్తించడం జరిగిందని చెప్పారు



ఇంటూరిని కలిసిన వైద్యులు

జాతీయ స్థాయి

సాఫ్ట్ బాల్ పోటీలకు మానస ఎంపిక

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అండర్ -14 సంవత్సర లోపు కేటగిరిలో చిత్తూరు జిల్లా అరగొండ జెడ్‌పి హై స్కూల్లో జరిగిన పోటీలకు జిల్లా తరపున పాల్గొన్న నగరపాలక ఉన్నత పాఠశాల (రామయ్య బడి) ఫత్తేఖాన్ పేట విద్యార్థినీ విద్యార్థులు మానస, శరణ్య, పూజిత, సుశాంత్ కిరణ్‌లు ఎంపిక య్యారు. 8వ తరగతి చదువుతున్న ఎస్.మానస సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ కనుపర్చి, జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా వారి తల్లి దండ్రులు నరేష్ యాదవ్ వ్యవసాయం, తల్లి రామసుబ్బమ్మ పోలీస్ ఉద్యోగం చేస్తున్నారు. ఆ విద్యార్థినికీ ప్రత్యేక కోచింగ్ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు జింగం వెంకట్రావ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేదమూర్తి మానసను ఉద్దేశించి మహారాష్ట్రలో జనవరిలో జరిగే జాతీయ స్థాయి క్రీడ పోటీలలో మంచి ప్రతిభ కనపరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కోరారు.



మానసను అభినందిస్తున్న దృశ్యం

మౌలిక సమస్యలు పరిష్కరించండి..!

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో మౌలిక వసతులు కల్పించి, నివాస ప్రాంత సమస్యలు పరిష్కరించాలని స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం ప్రదర్శన జరిగింది. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ గౌస్ మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని రూరల్ పోలీస్ స్టేషన్ నుండి కోటారెడ్డి ఆస్పత్రి వరకు పంచాయతీరాజ్ ఆఫీస్ నుండి ఆక్స్ఫర్డ్ స్కూల్ వరకు రోడ్డు విరువైపులా ప్రమాదకరమైన మ్యానువల్స్ ఉన్నాయన్నారు. వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్న విని తక్షణమే వాటిని రిపేరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ బోర్లు చాలా ప్రాంతాల్లో పనిచేయట్లేదు. బోరులను వెంటనే రిపేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీధి దీపాలు చాలా వార్డుల్లో వెలగటలేదని వెలుగుతున్న లైట్లు కూడా తక్కువ కాంతి వస్తుందని వాటి మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల బెడద ఎక్కువగా ఉందని దీనివల్ల ప్రమాదకరమైన విష జ్వరాలు వస్తున్నాయన్నారు. కందుకూరు పట్టణంలో విష జ్వరాలతో చిన్నారులు చనిపోయారని దోమల నివారణకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా సమస్యల మీద పదేపదే అధికారులకు అర్జీలు ఇస్తున్న సమస్య పరిష్కారం చేయటం లేదని ఈసారైనా ఈ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ఎస్కె మల్లికా మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో మంచినీళ్ళ సమస్య ప్రధానంగా ఉందని సుమారు వందమంది ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. నివాసం ఉంటున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. . మూడో వార్డు ఉప్పు చెరువు శాఖ కార్యదర్శి ఎం పద్మ, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ పవన్ కుమార్ మాట్లాడారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు డి రామ్మూర్తి, డి ఎం రాయుడు, గిరిజన సంఘం నుండి పెంచలమ్మ ,రమణ ,ఉప్పు చెరువు నుండి దాసరి సుభాషిణి, సుందరయ్య నగర్ నుండి ముంతాజ్ ,ధనలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్‌కి అర్జీలు ఇవ్వడం జరిగింది.




కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

మహిళల అభివృద్ధికి కృషి

ప్రజావక్తి -గుడ్లూరు : మహిళల హక్కుల సాధన కోసం పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివద్ధి సాధించడానికి మహిళలు సమైక్యంగా కషి చేయాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం అధ్యక్షతన మహిళా సాధికారిక పై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. స్వయం సహాయక మహిళల మండల సమైక్య కార్యవర్గం ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపిఎం మండల మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

కరపత్రాలు పంపిణీ



ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 26న చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం సిపిఎం, రైతుసంఘం నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఉదయగిరి పట్టణం ప్రభుత్వ ప్రయివేటు దుకాణాల్లో రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య, బిజ్జంపల్లి గ్రామంలో సిపిఎం మండల నాయకులు నాయబ్ రసూల్ కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రేపు చేపట్టే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని కోరారు.

వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు: బుజబుజ నెల్లూరు, మిట్ట మీద ప్రాంతంలో మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్న మినరల్ ప్లాంట్ కు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 25వ డివిజన్ సిపిఎం శాఖ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న 25వ డివిజన్ సిపిఎం శాఖ సభ్యులు కలెక్టర్ ను కలిసి సమస్యను వివరించారు. మినరల్ ప్లాంట్ కు మరమ్మతులు చేపట్టడం వల్ల 25 నిరుపేద కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయాలన్నారు. కేంద్రప్రభుత్వ జల్ జీవన్ మిషన్, సుజల ప్రవంతి పథకంలో ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు కొండా ప్రసాద్, వై.సురేంద్రబాబు, పి.శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 25వ డివిజన్ పరిధిలోని బుజబుజ నెల్లూరు ప్రాంతంలోని భగత్ సింగ్ కాలనీలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ స్థానిక డివైఎఫ్ఐ శాఖ కమిటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ నాయకులు తమ ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల మురుగునీరు వీధుల్లో నిలిచిపోతున్నాయన్నారు. దీనివల్ల స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు మధ్య మనస్పర్థలు చోటుచేసుకుని ఘర్షణ వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి తమ ప్రాంతంలో రహదారులు డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీకి వికలాంగులు ఎంపిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సిఆర్‌సి ఆధ్వర్యంలో వికలాంగులకు పంపిణీ చేసే ఉపకరణాల లబ్దిదారుల ఎంపిక సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. అందులో భాగంగా వీల్ చైర్స్ 18 మందికి, మూడు చక్రాల బ్యాటరీ బండ్లకు 20 మంది 30 మందికి వినికిడి యంత్రాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ నలుగురుకు, మూడు చక్రాల బండ్లకు 10 మంది, వాకర్స్‌కు ఐదుగురు లబ్దిదారులను ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. వేమిరెడ్డి దంపతుల ఆదేశాల మేరకు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపకరణాలు ఎంపిక కార్యక్రమం జరిగిందని ఎంపీపీ శ్రీనివాసులు తెలిపారు. వికలాంగులతో పాటు వయోవృద్ధులకు ఉపకరణాలు పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం సిఆర్ సి నెల్లూరు అధికారులు మాట్లాడుతూ వికలాంగుల పునరావాస కేంద్రం వెంకటాచలం వద్ద ఉందని ఇక్కడ ఉన్న అన్ని రకాల అంగవైకల్యం కలిగిన వారికి తోడ్పడే విధంగా ఉపకరణాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని వెంకన్నపాలెం సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ జయప్రసాద్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం జీసస్ కీర్తనలతో చర్చిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు చర్చి నిర్వాహకులు నిర్వహించారు. సంఘస్థులు, సంఘ పెద్దలు యూత్ పాల్గొన్నారు.

ఆక్రమణకు సిద్ధంగా పంచాయతీ స్థలం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక బస్టాండ్ సెంటర్లోని పంచాయతీ స్థలం ఆక్రమణకు గురయ్యే విధంగా ఉంది. దీనికి ప్రధాన కారణం ఏఎస్‌పేట ప్రధాన పుణ్యక్షేత్రం కావడం. చుట్టుపక్కల నివాస యోగ్యమైన ఇల్లు, ఏ క్రింలలోనైనా ఈ భూమిని రికార్డుల తారుమారు చేసి, ఆ బావిని పూడ్చి ఆక్రమణ చేసుకుని అవకాశం ఎక్కువ గా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి, చుట్టూ పటిష్టమైన కంచె వేసి పంచాయతీ బోర్డు ఏర్పాటు చేయాలని, లేకపోతే ఏదైనా ప్రజలకు ఉపయోగపడే భవనాన్ని నిర్మించాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

పీర్ల మాన్యం భూములను కాపాడండి

ప్రజాశక్తి-వింజమూరు: వింజమూరులోని పీర్ల మాన్యం భూములను కాపాడాలని ముస్లిం సోదరులందరూ తహశీల్దార్ హమీద్ బాషాకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. తొలుత తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో వందల సంవత్సరాల నుంచి ముస్లిముల అందరికీ హక్కుగా ఏర్పడిన కేరళ మాన్యం భూములను కొంతమంది వ్యక్తులు వేరే ఆ భూములను ఆక్రమణ మార్గంలో సొమ్ము చేసుకోవాలని ప్రయత్నాలు సాగిస్తున్న తరుణంలో ఈ విషయాన్ని గమనించిన ముస్లిం సోదరులందరూ ఆందోళన చేయవలసిన రంగంలోకి దిగారు. సర్వే నెంబర్లు 122 లో 11.88 సెంట్లు సర్వే నంబర్ 118 లో నాలుగు పాయింట్ 17 సెంట్లు సర్వే నంబర్ 119 లో 3.84 సెంట్లు విస్తరించిన భూమిని పీర్లమాన్యంగా గుర్తించారు. ఈ భూములను కొంతమంది గమనించి అక్రమ మార్గంలో అమ్ముకోవడానికి ప్రయత్నాలు సాగించారు. ఈ విషయం పైన గతంలో కలెక్టర్‌కు అర్జీలిచ్చారు. కోర్టుకు వెళ్లిన దాఖలాలున్నాయి. ఈ మధ్యకాలంలో దానిని మ్యాపులో ఆక్రమించుకోవాలని చూసిన అమ్మకానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదరు ముస్లిం సోదరులు సోమవారం సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, అందరూ కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సంబంధిత పీర్ల మాన్యం భూములలో ఎవరైనా ఆక్రమణ ప్రవేశిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పత్రిక ముఖంగా వారు ప్రకటించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బాలల అభివృద్ధిపై అవగాహన

ప్రజాశక్తి-ముత్తుకూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ముత్తుకూరు గ్రామంలో మహిళా సాధికారత, బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ముత్తుకూరు మండలం లో మహిళా సాధికారత, బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ,శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. హేన సుజన సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళలకు, పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, 1098,181,112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో,ఐడిఎ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు, ప్రిన్సిపల్, సుజాత, సునీత,శ్రీ లక్ష్మి, సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి పారా లీగల్ ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ బి. కమల, కేస్ వర్కర్, జె.సాధన, ఐసిడిఎస్ అమ్మణమ్మ, సూపర్‌వైజర్ అంగన్వాడీ, టీచర్స్ పాల్గొన్నారు.

వెంకటశ్రీరామ్ ఎంపిక



ప్రజాశక్తి-ఉలవపాడు : గత నెలలో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున చిత్తూరు జిల్లాలో జరిగిన సబ్ జూనియర్ వాయ్స్ షూటింగ్ బాల్‌లో ఉలవపాడు మండలం చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థి ఉబ్బకూరు. వెంకటశ్రీరామ్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జనార్ధన్ రావు తెలిపారు. ఈనెల 27వ తేదీ బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వెంకట శ్రీరామ్‌ను పాఠశాల ఎస్.ఎం.సి. చైర్మన్ ఆర్.సుధాకర్ రావు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా మెట్టి రోషన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్‌వి, ఆడిట్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఉదయగిరికి నియమించడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పరంగా క్రయ విక్రయదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

అర్హులందరికీ నివాస స్థలం

ప్రజాశక్తి-కావలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ నివాస స్థలం ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి అభివృద్ధిపై స్థానిక ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఎంఎల్ఎకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియా తో మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో నివాసం ఉంటూ, ఓటు హక్కు కలిగి అర్హత ఉన్న ప్రతిఒక్కరూ నివాస స్థలం



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 30వ తేదీ లోపల మున్సిపల్ కార్యాలయంలో నివాస స్థలం, కాలనీ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులన్నీ త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం నాయకుడుగా కాకుండా సేవకుడిగా సేవ చేస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడవడానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, జనసేన నాయకుడు పోబ్బా సాయివిఠల్, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను సవరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు చెరువు నీటి వినియోగదారుల ఓటరు జాబితా సవరణ చేయాలని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. బోగోలు చెరువు ఆయకట్టు దారుల ఓటర్ల జాబితా పై సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వీరరఘు మాట్లాడుతూ బోగోలు చెరువు నీటి వినియోగ దారుల ఓటర్ జాబితా తప్పుల తడకగా ఉందని, ఈ విషయమై బోగోలు తహశీల్దార్‌కు గతంలో ఫిర్యాదు చేసి ఉన్నామని, కాని ఇంతవరకు ఓటర్ జాబితాను సవరించినట్టు కాని, ఇచ్చిన ఫిర్యాదు పై ఏం చర్యలు తీసుకున్నారో తెలియజేయకుండా గోప్యతను పాటిస్తున్నారని తెలిపారు. సర్వే నెంబర్ 175 జీలో కేవలం 40సెంట్లు మాత్రమే బోగోలు చెరువు ఆయకట్టులో ఉన్నట్లు నీటి పారుదల శాఖవారు తెలియజేసి ఉండగా, రెవెన్యూ వారు మాత్రం సుమారు 7 ఎకరాలకు వివిధ భిన్నలలో ఆయకట్టుదారులను ఓటర్ జాబితాలో చేర్చి ఉన్నారని తెలిపారు. సర్వే నెంబర్ 20-1లో ఆయకట్టు దారులను ఓటర్ జాబితాలో చేర్చలేదని, సర్వేనెంబర్ 34, 35లకు సంబంధించి ఆయకట్టు



మాట్లాడుతున్న మద్దిబోయిన వీరరఘు

దారులు జాబితాలో లేరని తెలిపారు. పోలం అమ్మేసిన వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని, వీటికి సంబంధించిన పోలం అమ్మేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ రెవెన్యూ వారికి అందజేసిన ఉన్నామని అందులో కొందరు చనిపోయిన వారు ఉన్నారని, వారి స్థానంలో వారి వారసులకు ఓటు హక్కు కల్పించాలని దానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు అందజేసి ఉన్నామని తెలిపారు. రెవెన్యూ వారు ఏం చర్యలు తీసుకున్నారో తెలియజేయకుండా గోప్యత పాటిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ వారిని అడిగినా ఓటర్ జాబితా ఇవ్వలేదని, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని, బోగోలు చెరువు ఓటర్ జాబితాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకొని రెండు రోజుల్లోపు ఓటర్ జాబితాను పబ్లిష్ చేయాలని తెలిపారు. పాపయ్య, కళ్యాణ్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి బకాయి జీతాన్ని తక్షణం ఇప్పించాలి



ఆర్‌డిఒకు వినతినిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి : బుచ్చిరెడ్డిపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు దామరమడుగు సెక్టార్, కొత్త మినగల్లు అంగన్‌వాడీ కార్యకర్త మొదట్లో పెండింగులో ఉన్న అధికార నిర్లక్ష్యం వాళ్ల రావాల్సిన 11 నెలల జీతం బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరుతూ సోమవారం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి, కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణకు, ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు సిడిపిఒకు వినతి పత్రాలు అందజేశారు. బాధితురాలికి రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో నిర్లక్ష్యం చేసిన సంబంధిత సిడిపిఒపై తగు చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.సుజాతమ్మ, షేక్.రెహానా బేగం, కోశాధికారి బి.కొండమ్మ, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే సమస్యలు సత్వరమే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలని తహశీల్దార్ కోరారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు హాజరు కాగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడికి అబ్దుల్‌కలాం అవార్డు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జెఆర్‌పేటకు చెందిన ఉపాధ్యాయుడు వెంకట రెడ్డికు అఖిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డు లభించింది. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వెంకటరెడ్డికి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సాహిత్యం, నటన, సేవక సంబంధించి తనను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేసిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాంత ఉపాధ్యాయునికి ఎపిజె అబ్దుల్‌కలాం జాతీయ అవార్డు లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణానికి చెందిన షాన్‌వాజ్ ఉపాధినిమిత్తం వ్యాపార రీత్యా బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసినట్లు షాన్‌వాజ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వర్ రెడ్డి రూ.10వేలు ఆర్థికసాయం వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



ప్రజాశక్తి-విడవలూరు : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విడవలూరు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించరాదని వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వారి వద్ద ఉంచుకోవాలని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

గండ్లవీడులో పొగాకు బోర్డు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పొగాకు ధరలు ఆశించిన దానికన్నా ఎక్కువ ఉండటం వల్ల ఈ ఏడాది కూడా అదేవిధంగా ఉంటాయని ఆశతో పొగాకు రైతులు అధికంగా పొగాకు సాగు చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచ దేశాలలో పొగాకు అనుకున్న దానికన్నా చాలా ఎక్కువయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, దీనివలన డిమాండు తగ్గి నష్టాలు వచ్చే అవకాశం ఉంది కనుక పొగాకు పంటను వీలైనంత తగించుకొని పొగాకు బోర్డు అనుమతించిన మేరకే నాణ్యమైన పొగాకును పండిచాలన్నారు. గత సంవత్సరం పండించినట్లు నాణ్యత లేని పొగాకు పండించిన ఎడల నష్టాలొచ్చే అవకాశం ఉందన్నారు. గతేడాదిలో గ్రేడ్ రావటానికి చాలా కారణాలు మనం చూశామని, అలా కాకుండా నాణ్యమైన పొగాకు పిండిం చడానికి తీసుకోవాల్సిన మెళకువలను తెలియజేశారు. పచ్చిరొట్ట పైర్లు లేదా పశువుల ఎరువులు వాడటం, నాణ్యమైన పొగాకు నారు ఎన్నుకోవడం, నాట్లు డిసెంబర్ లోపే



మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి రాజశేఖర్

వేయడం, నత్రజనికి సంబంధించిన ఎరువులు అనగా అమ్మోనియం సల్ఫేట్ ఎక్కువ వేయకుండా, అవసరమైన మోతాదులో మాత్రమే వేయడం, వాడకూడని ఎరువులు అనగా యూరియా వంటి ఎరువులు వాడకూడదన్నారు. పొటాష్‌కి సంబంధించిన ఎరువులు అనగా సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వాడటం, నీటి తడులు అవసరం మేరకే ఇవ్వడం, బ్యారెన్‌లలో 1000 కర్రలు వరకు మాత్రమే పెట్టడం, పొగాకు మండెలు చిన్నవిగా వేసుకోవడం, తగిన సమయాలలో అంతర సేద్యం, పురుగు మందులు అవసరం మేరకే వాడటం చేయడం వల్ల నాణ్యమైన పొగాకును పండించుకో వచ్చన్నారు. కార్యక్రమంలో ఐ.టి.సి. మేనేజర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్ జగన్నాథ్, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో ఇబ్బందులు

ప్రజాశక్తి-కావలి

సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో గతంలో మాదిరిగా కాకుండా కొత్త నిబంధనల పేరుతో ప్రజలకు స్టాంప్‌లు అందచేసే సమయాన అధికారులు హడలెత్తిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఆర్‌డ్ఒ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ అడంగల్, 1బి నమోదు చేయాలంటే జాయింట్ కలెక్టర్ వద్ద కు వెళ్ళి అప్రూవల్ అయితే గాని నమోదు కావడం లేదని తెలిపారు. బోగోలు ఎండిఒ సవాలక్ష నిబంధనలు పెట్టి, ఇంటి పన్ను కట్టించుకోవాలన్నా 6నెలలు ముందు చెప్పాలని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. నిబంధనలు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతూ ఉన్నారని తెలిపారు. బోగోలు



వినతిపత్రం అందజేస్తున్న ఎస్.మల్లి

మండల దళిత గిరిజనులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇలా ఉంటే జిల్లా స్థాయిలో ఉద్యమం నడుపుతామని తెలిపారు. అడంగల్, 1బి తీసుకోవాలంటే గగనం అవుతుందని తెలిపారు. డబ్బు ఉన్నవారికి మాత్రం సాఫీగా జరిగిపోతున్నాయని తెలిపారు. డబ్బులేని వారిని మాత్రం ఆఫీసుల చుట్టు తిప్పుతున్నారని తెలిపారు. అనవసర నిబంధనలు పెట్టి పనులకు వెళ్లనీయకుండా కార్యాలయ చుట్టూ ప్రజలను తిప్పుతున్నారని తెలిపారు. ఆర్‌డిఒను కలిసిన వారిలో జరుగుమల్లి విజయరత్నం, చెరుకూరి జనార్ధన్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఆర్‌డిఒ వంశీకృష్ణలను సోమవారం కలిసి కావలిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ - డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని కావలి విద్యారంగ హక్కుల సాధన కమిటీ సభ్యులు మెమోరాండం అందజేశారు. గత 6నెలలుగా పట్టణంలోని హై స్కూల్స్, రూరల్ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో 9, 10వ తరగతుల విద్యార్థులకు గవర్న మెంట్ జూనియర్ కాలేజీ ఆవశ్యకతను వివరించి, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కావలి టౌన్ లోని ప్రజలకు కూడా విస్తతంగా కరపత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు లెటర్ పంపుతానని కమిటీకి హామీనిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ హైస్కూల్ ఎగ్జామ్స్ బి.శ్రీనివాసరావు, కే సుబ్బారావు, ఎస్ఎంసి చైర్మన్లు వెంకటేశ్వర్లు, జె వెంకటయ్య, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, వి.కృష్ణారెడ్డి, మల్లికార్జున, శేషయ్య, కార్మిక నాయకులు ఎల్ లక్ష్మిరెడ్డి, ఉపాధ్యాయ నాయకులు గురునాథ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పెంపునకు శ్రీకారం

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్రంలో హైస్కూల్లో సమయపాలన పెంచాలనే ఉద్దేశంతో ఒక ఉన్నత పాఠశాలను పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించారు. మండల కేంద్రంలోని టిజెఎన్ ఉన్నత పాఠశాలలో సోమవారం పైలెట్ ప్రాజెక్టు శ్రీకారం చుట్టారు. ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సమయం పెంచారు. 30వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టు అమలులో ఉంటుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు సమయం పెంపు వల్ల విద్యార్థులు ఒత్తిడి గురవుతారా లేదా తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు ప్రధానోపాధ్యాయులు తెలుపునున్నారు. జిల్లా ఉన్నతాధికారులు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి రాష్ట్రస్థాయి అధికారులకు తెలియజేస్తారు. దానిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకొని అన్ని ఉన్నత పాఠశాలలో అమలు చేయాలా లేదా నిర్ణయం తీసుకుంటారు.

'ఎఐ' బుక్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఇమేజ్ అనాలసిస్ అనే పేరుతో బుక్‌ను సోమవారం పబ్లిష్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్, ఎస్, ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న వి.పవన్ కుమార్, కే.రమేష్, ఏ.నందిని, సిహెచ్. లారెన్స్ ధీరజ్ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఇమేజ్ అనాలసిస్ పేరుతో బీటెక్ కంప్యూటర్ సైన్స్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడేందుకు బుక్‌ను పబ్లిష్ చేశామని తెలిపారు. ఈ బుక్‌ను ది ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సమఃన వారి సహాయంతో ప్రింట్ చేసినట్లు తెలిపారు. ఈ బుక్‌లో లేటెస్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వచ్చిన ఫ్యూచర్స్ కవర్ చేస్తూ బుక్ పబ్లిష్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'పిజిఆర్ఎస్'కు మూడు అర్జీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పిజిఆర్ఎస్ తహశీల్దార్ సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. పైఅర్జీలను త్వరగా పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం



ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని జమ్మల పాలెం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కావలి పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్.మల్లారెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పశుగుణాభివృద్ధి సంస్థ కోవూరు ఉపసంచాలకులు శ్రీనివాసరావు, కావలి పశువైద్యశాల సహాయక సంచాలకులు డాక్టర్ వైవి కామేశ్వరరావు, సహాయక సంచాలకులు డాక్టర్ రసూల్, జలదంకి, సర్వాయి పాలెం పశువైద్యాధికా రులు కె.ప్రవీణ్, వెంకటేశ్వర్ నాయక్, కావలి డివిజన్ రైతు సంఘాల సమైక్య కన్వీనర్, కావలి పశువైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి పాల్గొన్నారు.

సిఐను కలిసిన జనసైనికులు

ప్రజాశక్తి-కావలి : కావలి టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబును మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి శాలువాతో సత్కరించామని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, 22వ వార్డు ఇన్‌ఛార్జి షేక్ షమీ, 17వ వార్డు ఇన్‌ఛార్జ్ రమణయ్య, 16వ వార్డు ఇన్‌ఛార్జ్ షేక్ జిలాని, జనసైనికులు సోమిశెట్టి భాస్కర్, శ్రీను, షారు, అప్రోజ్, వినోద్, చంటి రమణ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావేరిగుంట వద్ద సోమవారం నిరుపేద అభాగ్యుడైన మాకాని మాల్యాద్రి కుమారుడైన శివయ్య, కామేశ్వరీ దంపతులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నాన్నగారి పేరుపై ట్రస్ట్ పెట్టి ఇటువంటి నిరుపేదలైన అభాగ్యులకు సాయం చేయడం అనేది చాలా మహద్భాగ్యంగా భావిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రెటరీ గాదిరెడ్డి.హరినాథ్, పుల్లా శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-కోవూరు : యువతీ యువకులు నిరుద్యోగులకు పలు కంపెనీల్లో ఉద్యోగవకాశాలు కల్పనకు మంగళవారం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో స్కిల్స్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఖైయుమ్ తెలిపారు. వివరాల కోసం 6301529271, 9704510793 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

పిల్లల సంక్షేమమే ముఖ్యం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

జెండర్‌లో పిల్లల రక్షణ చట్టం, పిల్లల ఆసక్తులు, సంక్షేమాన్ని అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణిస్తుందని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పొదుపు మహిళలు పొదుపు కట్టించడమే కాకుండా పొదుపు గ్రూపులో అంతా కలిసి ఒక బలమైన



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

శక్తిగా ఎదగాలని, గ్రామాలలో పిల్లలపై లైంగిక వేధింపులు, పనిచేసే చోట లైంగిక వేధింపులు నిరోధక చట్టం, అక్రమ రవాణా ఇలాంటివి జరగకుండా గమనించాలన్నారు. స్కూల్ డ్రాపౌట్స్ లేకుండా చూడటం, బాల్య వివాహాలు, గృహహింస లాంటివి జరిగిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇలాంటివి జరగకుండా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని విఒఎలు, పొదుపు గ్రూప్ సభ్యులు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఎపిఎం కె.శ్రీహరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో హింసకు మహిళలంతా కలిసికట్టుగా స్వరంతో మెలగాలన్నారు. అనంతరం వెలుగు కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు డిపోకు చిన్నక్క, సిసిలు భాస్కర్ రెడ్డి, విజయమ్మ, కేశవ, విఒఎలు, విఒఒబిలు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆత్మకూరు'కు సహకరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని అప్పుడే స్వచ్ఛ ఆత్మకూరుగా సాధ్యపడుతుందని, అందుకోసం ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ సి.గంగాధర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్త, పొడిచెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త వాహనాలకు అందజేయాలన్నారు. సేకరించిన తడిచెత్త పొడిచెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేసేందుకు యూనిట్‌ను పునరుద్ధరిస్తామని తెలియజేశారు.

లింగ వివక్షతను విడనాడాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతిఒక్కరూ లింగ వివక్షతను విడనాడి సమాజంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని వెలుగు ఎపిఎం షేక్ మహమ్మద్ ఖాజా రహమతుల్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ సంఘమిత్ర ఈసీ సంఘ బంధం కమిటీ సమావేశాన్ని సిసిలు, పొదుపు సమైక్య సభ్యులతో సమావేశం నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రచారంలో భాగంగా సమాజంలో మగవారితో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. లింగ భేదం లేకుండా స్త్రీలను కూడా చదువులో ఉద్యోగంలో రాణించాలన్నారు. లింగ బేధం లేకుండా వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం స్త్రీ నిధి బ్యాంక్ నగదు రికవరీ తదితర అంశాలపై చర్చించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిసిలు అనిల్, రత్నకుమారి, శ్రీను టైగర్ సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను ప్రారంభించిన విద్యార్థిని



ప్రజాశక్తి-కోవూరు : ప్రిన్సిపాల్ సికిందర్ వినూత్న ఆలోచన కళాశాలకు అక్యుమలేషన్ ఫీజు ద్వారా కొనుగోలు చేసిన అధునాతన కంప్యూటర్, ప్రింటర్ కమ్ స్కానర్‌ను సోమవారం ప్రిన్సిపాల్ సికిందర్ జూనియర్ విద్యార్థులలో యూనిట్, మూడునెలల పరీక్షలలో 98శాతం ఉత్తీర్ణత సాధించి టాపర్‌గా నిలిచిన కె.వెంకట రమణమ్మ అనే జూనియర్ ఎంపిసి విద్యార్థిని చేత కొత్త కంప్యూటర్, ప్రింటర్ కమ్ స్కానర్ ను ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇదొక గౌరవ సూచికమని తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని కళాశాలలోని ఇతర విద్యార్థులు కూడా కష్టపడి రాబోయేయూనిట్ 4, ఆరునెలల పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు.

బాలుడి వైద్యానికి ఆర్థికసాయం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జనతాపేట నివాసులు విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ఎల్ఇఆర్ లీలావతి జన్మదినం సందర్భంగా గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న మాకాని. మాల్యాద్రి - కామేశ్వరి దంపతుల కుమారుడు మాకాని .శివయ్య అనే 9 సంవత్సరాలు గిరిజన బాలుడి వైద్యం కోసం రూ.2500 ఆర్థికసాయాన్ని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా అందజేశారు. వైద్యం చేయించుకునే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని సంయుక్త సేవాసంస్థ ద్వారా తెలుసుకున్న ఎల్ఇఆర్ లీలావతి తన జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థికసాయం అందజేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు : వై.కె.ఆర్.కె.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎపి రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఐఎల్ఒ, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జెనరేట్ యువర్ బిజినెస్ ప్రోగ్రాం క్రింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.పి.ఎస్.ఎస్.డి.సి డి ఎస్ డి ఒ అబ్దుల్ ఖయూమ్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసూన సంయుక్తంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎడిఎస్. డి ఇ శ్రీధర్ రావు, మాస్టర్ ట్రైనర్ మధుసూదన్, ప్రదీప్ పాల్గొన్నారు.

29న లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-వరికుంటపాడు

29వ తేదీన పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిఎల్‌డిఎ వారి సహకారంతో వరికుంటపాడు, కనేంపాడు గ్రామాలలో మేలుజాతి లేగ దూడలు, పేయి దూడల ప్రదర్శన జరుగుతున్నట్లు పశుసంవర్ధక శాఖ వైద్యులు రాఘవేంద్ర శర్మ తెలిపారు. ప్రదర్శనలో గెలుపొందిన ముగ్గురికి బహుమతులు ఇస్తామన్నారు. అలాగే కన్సోలేషన్ బహుమ తులు కూడా కలవన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రుద్రాభిషేకంలో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన టిడిపికి చెందిన రాజ సుబ్బారావు సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన శివ పూజా రుద్రాభిషేకం కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎంఎల్ఎను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చవల రామకృష్ణ, గాదంశెట్టి వేణు, తిరువీధి ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.